సాక్షి అనకాపల్లి

శుక్రవారం । 16 । జూన్ । 2023



టార్గెట్ మనీ

ఎంపీ ఎంవీవీ సతీమణి, కుమారుడు, ఆడిటర్ జీవీ కిడ్నాప్ పక్కా స్కెచ్‌తోనే జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. 8లో



విదేశీయుల యోగాసనాలు

విశాఖ: అంతర్జాతీయ యోగా వారోత్సవాల సందర్భంగా విశాఖ పోర్టులో విదేశీ నౌకా సిబ్బంది యోగాసనాలు వేశారు.



అప్పన్నకు ఆర్జిత సేవలు

సింహాచలం: శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామికి గురువారం 108 స్వర్ణ సంపెంగ పుష్పాలతో ఆర్జిత సేవలు చేశారు.

న్యూస్‌రీల్

ఎన్‌సీసీ జాతీయ స్థాయి క్యాంపునకు ఇద్దరు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు ముకేష్, వీరేంద్ర

పాయకరావుపేట: శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో 9వ తరగతి చదువుతున్న ఎన్‌సీసీ క్యాడెట్లు ఎన్.వి.ఎం.ఎస్.ముకేష్, బి.మధు వీరేంద్ర గుంటూరులో జరిగే ఆలిండియా ఏక్ భారత్–స్వచ్ఛ భారత్ 2 శిబిరానికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు బి.సీతారాణి తెలిపారు. వీరు ఈనెల 15 నుంచి 26 వరకు గుంటూరులో జరిగే అంతర్ రాష్ట్ర శిబిరంలో పాల్గొంటారన్నారు. వీరికి శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అధినేత సిహెచ్.వి.కె.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపాల్ మూర్తి అభినందనలు తెలియజేశారు.

జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ

తుమ్మపాల : భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆద్వర్యంలో ఈ నెల 22న మహిళలకు జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సంస్థ డైరెక్టర్ బి.విజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాంత మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు తమ ఆధార్‌కార్డు, వైట్ రేషన్ కార్డుతో హాజరుకావాలన్నారు. వివరాల కోసం 8008333509 నంబర్లో సంప్రదించాలన్నారు.

ఎన్టీఆర్ వైద్యాలయానికి అరుదైన గుర్తింపు

అనకాపల్లి టౌన్: స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయానికి మరో అరుదైన గుర్తింపు దక్కింది. ఆస్పత్రికి జాతీయ నాణ్యతా ప్రమాణాల (ఎన్‌క్యూఏఎస్) ధ్రువీకరణ పత్రం దక్కినట్లు వైద్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ గురువారం పేర్కొన్నారు. మాతా శిశు వార్డులో గర్భిణులకు ప్రసవాలు, తల్లీ బిడ్డలకు అందుతున్న సేవలపై లక్ష్య బృందం సంతృప్తి చెందినట్టు తెలిపారు. లక్ష్య, ఎన్‌క్యూఏఎస్ బృందాలు ఎన్టీఆర్ వైద్యాలయాన్ని ఈ ఏడాది మార్చి నెలలో సందర్శించాయి.

తక్కువ బరువుతో గ్యాస్ సిలిండర్లు

ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై రెండు కేసులు



సిలిండర్‌ను తూకం వేయిస్తున్న అధికారి

నర్సీపట్నం: వినియోగదారులకు విధిగా గ్యాస్ సిలిండర్లు తూకం వేసి ఇవ్వాలని తూనికలు కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ డి.అనురాధ గ్యాస్ డెలివరీ నిర్వాహకులను ఆదేశించారు. గ్యాస్ సరఫరా చేస్తున్న ప్రాంతాల్లో లీగల్ మెట్రాలజీ అధికారి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తుండగా తూకం వేయించారు. 31 కేజీల గరిష్ట బరువుకు 30 కేజీలు ఉండడాన్ని, మరో రెండు సిలిండర్లు తూకం వేయించగా అర కేజీ తక్కువగా ఉండటాన్ని గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు నర్సీపట్నం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై రెండు కేసులు నమోదు చేసినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అంగన్‌వాడీ పిల్లల హాజరుపై ప్రత్యేక దృష్టి



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

అనకాపల్లిటౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో కూడిన విద్యను అందించాలని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి సూచించారు. మండలంలోని మామిడిపాలెం, మార్టూరు అంగన్‌వాడీ కేంద్రాలను, నాడు–నేడు పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య తక్కువగా ఉందని, సెంటర్లకు వచ్చే పిల్లల తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. ప్రభుత్వ యాప్‌లలో పిల్లల హాజరును అప్‌లోడ్ చేయాలని సూచించారు. మార్టూరు గ్రామం అంగన్‌వాడీలో పనిచేస్తున్న గ్రామ మహిళా సంరక్షక కార్యదర్శుల విధులపై ఆరా తీశారు.

ఖరీఫ్‌కు సన్నద్ధం

జిల్లాలో ఖరీఫ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. రైతు ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పండగ చేసేందుకు అవసరమైన ప్రణాళికల్ని రూపొందించారు. ఈ మేరకు రసాయనిక ఎరువులు, విత్తనాలను రాయితీపై అందించేందుకు వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టారు.



- ఈ ఏడాది 20 వేల ఎకరాల్లో పెరగనున్న పంటల సాగు
- జిల్లాకు 35,353 మెట్రిక్ టన్నుల ఎరువులు కేటాయింపు
- ఆర్‌బీకేల్లో 11,324 మెట్రిక్ టన్నుల ఎరువులు, 4 వేల క్వింటాళ్ల వరి విత్తనాలు నిల్వ

సాక్షి, అనకాపల్లి : గత ఏడాది జిల్లాలో సకాలంలో వర్షాలు కురిశాయి. ఈ సారి కూడా అదే తరహాలో భారీ వర్షాలు కురవడంతో జిల్లాలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. వేసవిలోనూ ప్రాజెక్టులు నిండుకుండల్లా ఉన్నాయి. మరోవైపు భూగర్భ జల మట్టాలు పెరగడంతో, వేలాది బోరు బావుల్లోనూ పుష్కలంగా నీరు చేరింది. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగును మరింత పెంచాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది.

జిల్లాలో గతేడాది ఖరీఫ్ సీజన్‌లో 84 వేల హెక్టార్లలో సాగు జరిగింది. ఇందులో 60 వేల హెక్టార్లలో వరి పంట, 15 వేల హెక్టార్లల్లో చెరకు, మిగిలినవి వేరుశనగ, రాగులు, గంటెలు, చిరుధాన్య పంటలున్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 20 వేల ఎకరాల్లో సాగు పెరగనున్నట్లు అధికారుల అంచనా.

ఎరువులు, విత్తనాలు సిద్ధం

ఖరీఫ్‌లో రైతులకు విత్తనాలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. రైతు భరోసా కేంద్రాల(ఆర్బీకే) ద్వారా ఈ ప్రక్రియ చేపట్టేందుకు ఏర్పాట్లు చేసింది. వ్యవసాయ అధికారులు కూడా రైతులకు పంపిణీ చేసేందుకు వీలుగా గోదాముల్లో విత్తనాలు, ఎరువులను సిద్ధం చేశబూరు. జిల్లాలో ఖరీఫ్ సీజన్–2023కు గానూ 35,353 మెట్రిక్ టన్నుల ఎరువులను ప్రభుత్వం పంటల సాగు ఆధారంగా కేటాయించింది. ఇప్పటికే 11,324 మెట్రిక్ టన్నులు ముందస్తు నిల్వ చేశారు. వీటిలో ఆర్బీకేల్లో ప్రస్తుతం 1,613 మెట్రిక్ టన్నుల ఎరువులున్నాయి. మిగిలినవి ప్రైవేట్ దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయి. ఆర్బీకేల్లో పచ్చిరొట్ట విత్తనాలతోపాటు 32,321 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరమని అంచనా వేయగా, ప్రస్తుతం 4 వేల క్వింటాళ్ల వరకు వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి.

వ్యవసాయ యాంత్రీకరణ

జిల్లా ఇప్పటివరకూ 420 ఆర్బీకేల్లో సీహెచ్‌సీ గ్రూపుల ద్వారా పంట సాగుకి అవసరమైన పనిముట్లు సిద్ధం చేశారు. వ్యవసాయ పరికరాలు అద్దె ప్రాతిపదికన ఇచ్చే ఏర్పాట్లు చేపట్టారు. రైతులు సీహెచ్‌సీ యాప్ నుండు తమకు కావాల్సిన యంత్రాల కోసం ముందుగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారు.

రైతులకు మరింత ప్రోత్సాహం

వైఎస్ జగన్ ప్రభుత్వం కొలువుదీరాక అన్నదాతలకు మరింత ప్రోత్సాహం లభిస్తోంది. వైఎస్సార్ రైతు భరోసా కింద 2023–24లో 2,59,549 కుటుంబాలకు రూ.1462.6 కోట్లు ఆర్థిక సాయం అందించారు. పంటల బీమా కల్పించారు. అవసరమైన మేరకు విత్తనాలను రాయితీపై అందిస్తున్నారు.

సర్వం సిద్ధం



ఖరీఫ్ సీజన్‌కు వ్యవసాయ శాఖ సర్వసన్నద్ధంగా ఉంది. ఎరువులు, విత్తనాలను చాలినంత స్థాయిలో సిద్ధం చేస్తున్నాం. 'డి–కృషి' యాప్ ద్వారా అన్‌లైన్ నమోదు జరుగుతోంది. ఈ నెల 30లోపు రైతులంతా తమ వివరాలను నమోదు చేసుకోవాలి. 2023–24 ఏడాదికి గానూ మొదటి విడత పెట్టుబడి సాయం ఈకేవైసీ చేసుకున్న రైతులకు మాత్రమే జమ అయింది. జిల్లాలో ఇంకా 28,020 మంది రైతులు ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంది. త్వరితగతిన అందరూ ఈకేవైసీ చేయించుకోవాలి.

– మోహన్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారి, అనకాపల్లి

కొనసాగుతున్న రైల్వే ట్రాక్ మరమ్మతులు

ఆలస్యంగా నడుస్తున్న రైళ్లు



అనకాపల్లి స్టేషన్‌లో నిలిచిపోయిన కోరమండల్

అనకాపల్లి టౌన్: రాజుపాలెం రైల్వేగేటు సమీపంలో ట్రాక్ మరమ్మతు పనులు గురువారం కూడా కొనసాగాయి. బుధవారం ఉదయం గూడ్స్ రైలు పట్టాలు తప్పిన విషయం తెలిసిందే. అధికారులు రైళ్ల రాకపోకలకు ఆటంకం ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. మరో ట్రాక్‌పై రైళ్ల రాకపోకలకు అధికారులు సిగ్నల్ ఇచ్చినప్పటికీ రైళ్లు గంటల కొద్దీ ఆలస్యంగా నడుస్తుండడంతో ప్రయాణికులు కాసింత అసహనానికి గురయ్యారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ గంట సేపు నిలిచిపోగా సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌తోపాటు కాకినాడ ప్యాసింజర్లను రద్దు చేశారు. శుక్రవారం ఉదయానికి రైల్వే ట్రాక్ పనులు పూర్తి చేసి, యథావిధిగా బళ్లు నడుపుతామని స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని సిరసపల్లితోపాటు సౌత్‌సెంట్రల్ రైల్వే పరిధిలో విజయవాడ రైల్వేట్రాక్‌లపై మరమ్మతుల కారణంగా పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్టు భోగట్టా.

ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్లపై ఫోకస్

- అనుమతులున్న కాలేజీల్లోనే విద్యార్థులు చేరాలి
- ప్రైవేటు కాలేజీల్లో తనిఖీలు కొనసాగుతాయి
- ఆన్‌లైన్ విధానంలోనే ఇంటర్మీడియట్ అడ్మిషన్లు
- 'సాక్షి'తో ఆర్ఐవో సత్యనారాయణ



సత్యనారాయణ

విశాఖ విద్య: ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ ఏడాది అడ్మిషన్లు పెరిగేలా ప్రత్యేక ఫోకస్ పెట్టామని ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి(ఆర్ఐవో) రాయల సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన 'సాక్షి' తో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కాలేజీల నిర్వహణ, ప్రైవేటు కాలేజీల అనుమతుల విషయంలో తీసుకుంటున్న చర్యలపై వివరించారు. ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్లు పెంచేలా ప్రిన్సిపాల్స్ బాధ్యత తీసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ ప్రవేశాలు తప్పనిసరిగా ఆన్‌లైన్ విధానంలోనే చేపట్టాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మాత్రమే ఆన్‌లైన్ ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి స్థాయిలో అనుమతులు వచ్చిన తరువాతనే ప్రైవేటు కాలేజీల్లో అడ్మిషన్లు చేపట్టాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రైవేటు కాలేజీల్లో అడ్మిషన్ తీసుకునే సమయంలో తప్పనిసరిగా ఆ కాలేజీకి ప్రభుత్వ గుర్తింపు ఉందా..? లేదా అనేది పరిశీలన చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేటు కాలేజీల నిర్వహణకు అనుమతి ఇచ్చే క్రమంలో తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. జిల్లా కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున ఆదేశాలకు అనుగుణంగా ఈ విషయంలో ముందుకెళ్తామన్నారు. నిబంధనలు అతిక్రమించే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే కాలేజీ గుర్తింపు రద్దు చేస్తామని హెచ్చరించారు.

విద్య, వైద్యానికి పెద్దపీట

- ఫ్యామిలీ డాక్టర్‌తో ప్రజల ముంగిటకే వైద్యం
- పీహెచ్‌సీ ప్రారంభోత్సవంలో మంత్రి అమర్‌నాథ్



పీహెచ్‌సీని ప్రారంభిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

అనకాపల్లిటౌన్ : విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. పట్టణంలో 80, 81వ వార్డుల పరిధి అరుంధతీనగర్‌లో రూ.కోటీ 10 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్‌తో ప్రజల ముంగింటకే వైద్యం అందించే బృహత్తర కార్యక్రమాన్ని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పల్లె ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. రాష్ట్రంలో వివిధ ఆరోగ్య కేంద్రాలను కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా అభివృద్ధి చేసింది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో గర్భిణులకు అవసరమయ్యే టిఫా స్కాన్, అల్ట్రాసౌండ్ స్కాన్‌లను ఆరోగ్యశ్రీలో చేర్చడంతో ప్రజలకు ఎంతో మేలు చేకూరిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పీలా లక్ష్మీసౌజన్య, కొణతాల నీలిమ, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో జ్యోతి, ఎన్టీఆర్ వైద్యాలయ సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ వెంకటరమణ, పట్టణ సచివాలయాల కన్వీనర్ కొణతాల మురళీకృష్ణ, వార్డుల ఇన్‌చార్జిలు పీలా రాంబాబు, కొణతాల భాస్కర్ పాల్గొన్నారు.

పీజీఈ సెట్‌లో రెండో ర్యాంకు

బయోటెక్నాలజీ లెక్చరర్ ఘనత



రామకృష్ణారెడ్డి

పాయకరావుపేట: శ్రీ ప్రకాష్ అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో బయోటెక్నాలజీ లెక్చరర్‌గా పనిచేస్తున్న అడపా రామకృష్ణారెడ్డికి పీజీఈ సెట్‌లో రాష్ట్రంలో 2వ ర్యాంకు లభించింది. బయోటెక్నాలజీ విభాగంలో ఆయన 71 మార్కులు సాధించారు. తమ లెక్చరర్ రెండో ర్యాంకు సాధించడంతో కళాశాల యాజమాన్యం, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఆణిముత్యాలపై అభినందనల జల్లు

ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు



అధిక మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు పురస్కారం అందిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మాడుగుల రూరల్: పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించే అపూర్వమైన కార్యక్రమం జిల్లాలో గురువారం ప్రారంభమయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివి అధిక మార్కులు సాధించిన చదువులమ్మ ముద్దు బిడ్డలను ప్రోత్సహించాలన్న సంకల్పంతో 'ఆణిముత్యాలు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మాడుగుల ఆర్‌సీఎం పాఠశాలలలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పుల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఈ ఏడాది అద్భుతమైన ఫలితాలు సాధించారని, వారిని అభినందించడానికే సీఎం ఆణిముత్యాలు కార్యక్రమాన్ని తలపెట్టారన్నారు. నియోజకవర్గ స్థాయిలో పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందిస్తున్నామన్నారు. అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, నాడు నేడు, జగనన్న విద్య కానుక, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలను ప్రవేశపెట్టి సీఎం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. చదువులో పోటీతత్వం పెంపొందించి, ప్రతి విద్యార్థిలో నైపుణ్యాన్ని మెరుగుపరుస్తామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలుస్తున్నాయన్నారు. దేవరాపల్లి ఎంఈవో రవీంద్రబాబు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

పురస్కారాలు పొందిన వారు వీరే..

నియోజకవర్గంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన దేవరాపల్లి మండలం వేచలం హైస్కూలు విద్యార్థి ఆర్.మౌళికి రూ.15 వేల నగదు పురస్కారం, ప్రశంసాపత్రం అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన తెనుగుపూడి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి జి.మనోహర్, దేవరాపల్లి హైస్కూలు విద్యార్థి కె.సందీప్‌లకు రూ.10 వేల నగదు పురస్కారం అందించారు. మూడో స్థానంలో నిలిచిన కె.కోటపాడు మండలం కోరువాడ హైస్కూలుకు చెందిన జి.నాని, పాతవలస హైస్కూలుకు చెందిన పి.తిరుమలకు రూ.5 వేల నగదు, ప్రశంసాపత్రం అందజేశారు. ఇంటర్ స్థాయిలో మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన డి.శ్రీదేవి (ఎంపీసీ), మంచాల మోడల్ స్కూలుకు చెందిన కె.శ్రావణి (బైపీసీ)లకు రూ.15 వేల నగదు పురస్కారం అందించారు. హెచ్‌ఈసీ గ్రూపులో కె.కోటపాడు మండలానికి చెందిన పి.కల్యాణికి రూ.5 వేలు, సీఈసీ గ్రూపులో మంచాల మోడల్ స్కూలుకు చెందిన గీతస్రవంతికి రూ.5 వేల నగదు పురస్కారం అందజేశారు. ఎంపీపీ వేమువరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ టి.వి.రాజారామ్, జెడ్పీటీసీ సభ్యురాలు కిముదు రమణమ్మ, సర్పంచ్ యడ్ల కళావతితోపాటు మూడు మండలాలకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, స్థానిక ఎంఈఓ బి.దేముడమ్మ, మిగిలిన మండలాలకు చెందిన ఎంఈవోలు, పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, పాల్గొన్నారు.

మురిసిన గిరిజనం

- వర్చువల్ విధానంలో 85 సెల్ టవర్లను ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్
- మన్యవాసులకు ఆత్మీయ పలకరింపు



సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో వీడియో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు

సాక్షి, పాడేరు/హుకుంపేట/జి.మాడుగుల: అన్నా బాగున్నావా.. అమ్మా బాగున్నావా..అంటూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆత్మీయ పలకరింపుతో గిరిజనులు మురిసిపోయారు. జిల్లాలోని జియో సంస్థకు చెందిన 85 సెల్‌టవర్లను గురువారం సీఎం జగన్‌మోహన్ రెడ్డి వర్చువల్ విధానంతో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. అరకులోయ నియోజకవర్గం హుకుంపేట మండలం మారుమూల భీమవరం, పాడేరు నియోజకవర్గం జి.మాడుగుల మండలం మారుమూల సుబ్బులులో జియో కంపెనీకి చెందిన సెల్‌టవర్లను ఆయన ప్రారంభించడంతో స్థానిక గిరిజనులు ఆనందానికి గురయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ వీడియో సమావేశంలో ప్రజాప్రతినిధులను సొంత కుటుంబ సభ్యుల మాదిరిగానే ఎంతో ఆత్మీయంగా పలకరించారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణను 'పాల్గుణ అన్నా' బాగున్నావా..అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిలను అమ్మ బాగున్నావా అంటూ మాట్లాడారు. వారు కూడా 'అన్నా బాగున్నాము' అంటూ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ఆశ కార్యకర్త, వరలక్ష్మి హార్టికల్చర్ అసిస్టెంట్ శాంతికుమారితో మాట్లాడారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న ఏజెన్సీ

ఏజెన్సీ అభివృద్ధిలో దూసుకుపోతోందని, సెల్ టవర్ల నిర్మాణంతో గిరిజనుల సమస్య చాలా వరకు తీరిందని ఎమ్మెల్యే సీఎంకు వివరించారు. రూ.680 కోట్లతో 317రోడ్లు నిర్మించామని, జామిగూడ, ఇంజరి వంటి మారుమూల గ్రామాలకు రోడ్ల సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. 108, 104 సేవలకు కూడా పూర్తిస్థాయిలో గిరిజనులు సద్వినియోగం చేసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. మన బడి నాడు–నేడులో విద్యాలయాలు దేవాలయాల మాదిరిగా అభివృద్ధి చేశారన్నారు.

గిరిజనుల తరపున రుణపడి ఉంటాం

పాడేరు డివిజన్ పరిధిలో గిరిజనులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో 1.25 లక్షల మంది గిరిజన రైతులకు 2.50ఎకరాలకు అటవీ హక్కు పత్రాలను పంపిణీ జరిగిందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వివరించారు. గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.500 కోట్లతో వైద్య కళాశాల నిర్మిస్తున్నందున మీకు తామెంతో రుణపడి ఉంటామని ఆమె పేర్కొన్నారు. సికిల్‌సెల్ ఎనీమియాతో బాధపడే వారికి రూ.10వేలు పింఛను అందించడం వల్ల వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. మిషన్ కనెక్టు పాడేరులో రూ.57కోట్లతో ఉపాధిహామీ పథకంలో రోడ్లు మంజూరు చేసినందుకు ఆమె సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ మాట్లాడారు. ఎస్పీ తుహిన్ సిన్హా, పాడేరు ఏఎస్పీ ధీరజ్, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, హుకుంపేట ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, ఎంపీడీవో వెంకటరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

డిసెంబర్ నాటికి పూర్తి చేయండి : సీఎం జగన్ ఆదేశం



ఈ ఏడాది డిసెంబర్ నాటికి జిల్లాలో 2,265 సెల్ టవర్ల ఏర్పాటు పూర్తిచేయాలని భీమవరంలో ప్రారంభ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన సెల్‌టవర్ల నిర్మాణాల వివరాలను సీఎంకు కలెక్టర్ సమగ్రంగా వివరించారు. సెల్ టవర్ల నిర్మాణాలతో నాణ్యమైన పౌర సేవలను త్వరితగతిన అందించేలా సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. గ్రామ సచివాలయాల్లో 540 రకాల సేవలు అందించేందుకు నెట్‌వర్క్ దోహదపడుతుందని ఆయన వివరించారు. జిల్లాలోని అన్ని గ్రామాలకు సెల్ సౌకర్యం అందుబాటులో తేవాలని సీఎం ఆదేశించారు. సమాచార వ్యవస్థ పాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తుందని ఈ దిశగా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. గిరిజన ప్రాంతాల్లో 4జి సేవలను అందుబాటులోకి తెస్తున్నామని ఆయన వివరించారు.

జగనన్నా బాగున్నారా..



ఆశా కార్యకర్త వరలక్ష్మి : నమస్తే జగనన్నా..! బాగున్నారా అన్నా..!!

సీఎం జగన్ : బాగున్నా.... థ్యాంక్యూ తల్లీ..

వరలక్ష్మి: నా పేరు పొత్తూరు వరలక్ష్మి, కిల్లంకోట పంచాయతీ, మారుమూల సుబ్బులు గ్రామం. ఈ రోజు మీతో నేరుగా మాట్లాడుతున్నానంటే మీరు ఇచ్చిన టవర్ వల్ల సాధ్యమైంది. నాకు చాలా ఆనందంగా ఉందన్నా. గతంలో మాకు రోడ్డు సౌకర్యం లేదన్నా, అలాగే కరెంట్ సౌకర్యం లేదన్నా, టవర్ సౌకర్యం లేదన్నా, మీరు సీఎంగా వచ్చి మాకు టవర్, కరెంట్, మండలం నుంచి 25 కిలోమీటర్ల రోడ్డు సౌకర్యం కల్పించారన్నా. మా గ్రామస్తులందరం చాలా ఆనందపడుతున్నామన్నా. అదే అన్నా.. గత కాలంలో అయితే గర్భవతులను, ఎమర్జన్సీలో ఉన్నవారిని ఆస్పత్రికి తీసుకెళ్లాలంటే డోలీలో 25 కిలోమీటర్లు దూరం కాలినడకన వెళ్లి ఆస్పత్రికి చేర్చేవాళ్లం అన్నా. మా శ్రమను గుర్తించి ఈ రోజు మాకు ఇంటి నుంచే 108 వాహనానికి ఫోన్ చేసి పేషెంట్లను, గర్భవతుల డెలివరీ కేసులను తీసుకెళ్లే అవకాశాన్ని కల్పించారన్నా. ఎప్పుడూ మీకు రుణపడి ఉంటామన్నా... ఇప్పుడు మీరు పెట్టిన సంక్షేమ పథకాల్లో మా కుటుంబానికి మూడు పథకాలు అందుతున్నాయన్నా. ఒకటి అత్తమ్మకు పింఛను రూ.2750 అందుతుందన్నా, రెండు..నా భర్తకు రైతు భరోసాగా రూ.13,500, మూడు..మా కుమార్తెకు అమ్మఒడి పథకం రూ.15వేలు అందుతున్నాయన్నా...గత కాలంలో అయితే ఇలాంటి అవకాశం లేదు..మేము చాలా ఇబ్బందులు పడేవారమన్నా....ఇది చాలా మాకు ఆనందంగా అన్నా... మీరే మళ్లీ సీఎంగా రావాలన్న మీరే కావాలన్నా... ఈ అవకాశమిచ్చిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలన్నా అని పేర్కొంది.

సీఎం జగన్: థ్యాంక్యూ వరలక్ష్మమ్మా.. చాలా చక్కగా మాట్లాడావు

క్లుప్తంగా

మహిళ హత్య కేసులో మరో ఇద్దరి అరెస్టు

అచ్యుతాపురం(అనకాపల్లి): గత నెల 29న అచ్యుతాపురం లాడ్జిలో జరిగిన మహిళ హత్య కేసులో మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. మాదే లక్ష్మి గణేశ్వరి, మాదే ప్రసన్నకుమారిలను అరెస్టు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. మహిళను హత్య చేసిన ప్రధాన నిందితుడ్ని ఇప్పటికే అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే



కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : సమైక్యాంధ్ర ఉద్యమంలో విభజనకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టిన సమయంలో నమోదైన కేసు విషయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం సివిల్ కోర్టుకు హాజరయ్యారు. ఈ నెల 12వ తేదీకి మెజిస్ట్రేట్ వాయిదా వేశారు. కోర్టుకు హాజరైన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్లు తమరాన అప్పలనాయుడు, కోనేటి రామకృష్ణతో పాటు ఏకా శివ, గుడబండి నాగేశ్వరరావు, తమరాన శ్రీను, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతి చెందిన బంగార్రాజు

కొయ్యూరు/పాయకరావుపేట : జనసేన వీరాభిమాని బాలారంకు చెందిన సంతక బంగార్రాజు (20) కత్తిపూడిలో పవన్ కల్యాణ్ సమావేశానికి వెళ్లి తిరిగి వస్తుండగా తుని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బంగార్రాజు బుధవారం కత్తిపూడిలో నిర్వహించిన బహిరంగ సభకు వెళ్లి తిరిగి రాత్రి నర్సీపట్నం ద్విచక్ర వాహనంపై వస్తుండగా విశాఖపట్నం వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టింది. దీంతో బంగార్రాజు తలకు తీవ్ర గాయం కాగా అతనిని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. కొడుకు మరణించాడన్న సమాచారం తెలుసుకున్న తల్లి నాగరత్నం భోరున విలపించింది ఆ కుటుంబాన్ని జనసేన అధిష్టానం ఆదుకోవాలని గ్రామస్తులు, తల్లి కోరుతున్నారు. కొడుకు మరణంతో తల్లి అనాథగా మారిందని, ఆమె కొడుకుపై ఆధారపడి ఉందని స్థానికులు చెబుతున్నారు. మృతుడి తల్లి నాగరత్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు పాయకరావుపేట ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు.

టార్గెట్.. మనీ



కిడ్నాపర్లు ఉపయోగించిన కారు

- ఎంపీ ఎంవీవీ సతీమణి, కుమారుడితో పాటు ఆడిటర్ జీవీ కిడ్నాప్
- ఒకరి ద్వారా మరొకరికి ఫోన్ చేయించి నిర్బంధం
- రూ.1.75 కోట్లు ఇచ్చినా కనికరించని కిడ్నాపర్ హేమంత్‌కుమార్
- ఇప్పటికే అతడిపై రెండు కిడ్నాప్ కేసులు.. ఇటీవలే బెయిల్‌పై విడుదల
- తాజాగా ఎంపీ ఫ్యామిలీ టార్గెట్.. కొత్త గ్యాంగ్‌తో కిడ్నాప్ వ్యవహారం
- రియల్ ఎస్టేట్ వ్యాపారి ముసుగులో నేర సామ్రాజ్యం విస్తరణ
- 4 గంటల్లోనే కిడ్నాపర్లను పట్టుకున్న పోలీసులు

దొండపర్తి(విశాఖ దక్షిణ): పక్కాగా స్కెచ్ వేశాడు. ఎంపీ నగరంలో ఉండరని తెలుసుకున్నాడు. అతని కుమారుడు ఇంట్లో ఒక్కడే ఉన్నట్లు గుర్తించాడు. అతడిని కిడ్నాప్ చేస్తే రూ.కోట్ల వర్షం కురుస్తుందని భావించాడు. ఇందుకోసం కొత్త గ్యాంగ్‌ను రంగంలోకి దింపాడు. అదును చూసి ఇంట్లోకి చొరబడ్డాడు. మెడపై కత్తి పెట్టి అతని తల్లికి.. ఆ తరువాత ఆమె ద్వారా ఎంపీ సన్నిహితుడు జీవీకి ఫోన్ చేయించి వారి ఇంట్లోనే 48 గంటల పాటు నిర్బంధించి డబ్బు కోసం దాడి చేశాడు. రూ.1.75 కోట్లు ఇచ్చినా ఇంకా కావాలని డిమాండ్ చేశాడు రౌడీషీటర్ కోలా వెంకట హేమంత్ కుమార్. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ వ్యవహారం వెనుక హేమంత్‌కుమార్ ప్రీ ప్లాన్‌గా వ్యవహరించినట్లు తెలుస్తోంది. పక్కాగా రెక్కీ నిర్వహించి.. కిడ్నాప్ కోసం ఒక కొత్త గ్యాంగ్‌ను సిద్ధం చేసుకొని.. వారితో పకడ్బందీగా ప్లాన్ చేసుకొని.. ఇంట్లో ఒకరే ఉన్న సమయం కోసం ఎదురుచూసి కిడ్నాప్‌కు పాల్పడ్డాడు. విషయం ఆలస్యంగా పోలీసుల దృష్టికి వెళ్లినప్పటికీ.. కేవలం నాలుగు గంటల్లోనే హేమంత్‌కుమార్ గ్యాంగ్‌కు చెక్‌పెట్టారు. కిడ్నాపర్ల చెర నుంచి ఎంపీ ఎంవీవీ ఫ్యామిలీని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఈ కేసులో పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తును చేపడుతున్నారు. ఇందులో మరో ఐదుగురి పాత్ర ఉన్నట్లు గుర్తించారు. వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

12 కేసుల్లో సూత్రదారి.. ఎంపీ ఫ్యామిలీని టార్గెట్ చేసి..

భీమిలి ప్రాంతానికి చెందిన కోలా వెంకట హేమంత్‌కుమార్‌పై 12 కేసులు ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడు. అలాగే గత ఏడాదిలో రామకృష్ణ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని కిడ్నాప్ చేసిన కేసులో అరెస్ట్ అయ్యాడు. కొన్ని నెలల పాటు జైలులో ఉండి బయటకు వచ్చారు. వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ ఏడాది ఫిబ్రవరిలో మధుసూదనరావు అనే మరో రియల్‌ఎస్టేట్ వ్యాపారిని కిడ్నాప్ చేశాడు. అతడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి రూ.20 లక్షలు డిమాండ్ చేసి చివరకు రూ.12 లక్షలు కాజేశాడు. అయితే మధుసూదనరావు వారి చెర నుంచి తప్పించుకొని పోలీసులను ఆశ్రయించడంతో అప్పుడు కూడా గంటల వ్యవధిలోనే హేమంత్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. జైలు నుంచి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన హేమంత్ తాజాగా ఎంపీ ఎంవీవీ ఫ్యామిలీనే టార్గెట్ చేసుకున్నాడు.

రియల్ ఎస్టేట్ ముసుగులో నేర సామ్రాజ్యం

హేమంత్‌కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ వస్తున్నాడు. తాను కూడా రియల్‌ఎస్టేట్ వ్యాపారినని అందరికీ పరిచయం చేసుకోవడం, వారితో కలిసి లావాదేవీలు చేస్తానని నమ్మించడం, చివరికి కిడ్నాప్‌లకు పాల్పడడం పరిపాటిగా మార్చుకున్నాడు. హేమంత్ గతంలో ఎంవీవీ బిల్డర్స్ కార్యాలయానికి వెళుతూ రియల్‌ఎస్టేట్ బుకింగ్స్ తీసుకువస్తానని అక్కడి సిబ్బందిని పరిచయం చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణకు నేరుగా పరిచయం లేన్నట్లు ఆ కార్యాలయం వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఒక మహిళతో సన్నిహితంగా ఉంటూ ఆమె ద్వారా రియల్‌ఎస్టేట్ అక్రమ లావాదేవీలే కాకుండా కిడ్నాప్ వ్యవహారాల్లో కూడా వచ్చే నగదును ఆమె ఖాతాల్లో జమ చేసినట్లు సమాచారం. గతంలో హేమంత్‌కుమార్‌తో పాటు సదరు మహిళను కూడా పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఇలా గత కొన్నాళ్లుగా అనేక మందిని బ్లాక్‌మెయిల్ చేయడం, మాట వినకపోతే కిడ్నాప్‌లకు పాల్పడడం చేస్తూ నేర సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నాడు.

కొత్త గ్యాంగ్‌తో కిడ్నాప్



జైలు నుంచి బయటకు వచ్చిన హేమంత్ కుమార్ ఈసారి రూ.లక్షల్లో కాకుండా రూ.కోట్లలో గడించాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం ఎప్పటిలానే ఎవరినైనా కిడ్నాప్ చేయాలని నిర్ణయించుకున్నాడు. రియల్‌ఎస్టేట్ వ్యాపారులనే టార్గెట్ చేస్తూ వస్తున్న హేమంత్‌కుమార్ ఈ సారి కూడా ఆ రంగంలో ఉన్న బిగ్‌షాట్ కోసం అన్వేషించాడు. ఈ క్రమంలో బిల్డర్‌గా, ఎంపీగా ఉన్న ఎం.వి.వి.సత్యనారాయణ కుటుంబ సభ్యుల వద్ద భారీగా డబ్బు ఉంటుందని భావించాడు. అయితే ఎంపీని కిడ్నాప్ చేయడం సాధ్యం కాదని భావించి రుషికొండ ప్రాంతంలో నివాసముంటున్న అతని కుమారుడు శరత్‌పై దృష్టి పెట్టాడు. ఇందుకోసం పక్కాగా రెక్కీ నిర్వహించి.. కొత్త గ్యాంగ్‌ను రంగంలోకి దింపి ఈ నెల 13వ తేదీ ఉదయం ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న బంగారు నగలను దోచుకున్నారు. డబ్బు కోసం శరత్‌పై దాడి చేశారు. మరుసటి రోజు అతని తల్లి జ్యోతికి ఫోన్ చేయించి ఇంటికి రప్పించి ఆమె వద్ద ఉన్న బంగారాన్ని కాజేశారు. ఆమె ద్వారా ప్రముఖ ఆడిటర్ జీవీని పిలిపించి నిర్బంధించారు. డబ్బు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించడంతో జీవీ తన సహచరులు, స్నేహితుల నుంచి రూ.1.75 కోట్లు సమీకరించి హేమంత్‌కుమార్ గ్యాంగ్‌కు అందజేశారు. అయినప్పటికీ వారిని విడిచిపెట్టలేదు. ప్రతి కిడ్నాప్ కేసులోను బాధితులు అడిగినంత డబ్బు ఇచ్చినప్పటికీ హేమంత్‌కుమార్ వారిని విడిచిపెట్టకుండా హింసించడం చివరికి పోలీసులకు దొరికిపోతూ వచ్చాడు. ఇదే తరహాలో ఈ ముగ్గురి విషయంలోను ప్రవర్తించాడు. ఈ సారి పోలీసులకు చిక్కకుండా ప్లాన్ వేసి అక్కడి నుంచి పారిపోడానికి ప్రయత్నించినప్పటికీ.. పోలీసులు హేమంత్ గ్యాంగ్ ఎత్తులను చిత్తు చేశారు. 17 ప్రత్యేక బృందాలతో సినీ ఫక్కీలో ఛేజ్ చేసి ఆనందపురం మండలంలో హేమంత్ వెళ్లే కారుకు రెండు వైపులా పోలీస్ వాహనాలతో అడ్డుకొని పట్టుకున్నారు. అప్పటికే వేరే ప్రాంతంలో కిడ్నాపర్లు విడిచిపెట్టిన ఎంపీ భార్య, కుమారుడు, ఆడిటర్‌ను సురక్షితంగా కమిషనరేట్‌కు తీసుకువచ్చారు.

సినీ ఫక్కీలో ఛేజింగ్



కిడ్నాపర్ల కారు ఢీకొనడంతో దెబ్బతిన్న పోలీసు వ్యాన్

ఆనందపురం : ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ భార్య జ్యోతి, కుమారుడు శరత్, ఆడిటర్ జి.వెంకటేశ్వరరావులను కిడ్నాప్ చేసిన నిందితులు మండలంలోని పందలపాకలో పట్టుబడడం సంచలనం సృష్టించింది. మొదట పోలీసులు వాహనాలతో ఛేజింగ్ చేయడంతో దొంగలను వెంటాడుతున్నారని అనుకున్న స్థానికులు.. తరువాత ఎంపీ కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేసిన నిందితులని తెలిసి విస్తుపోయారు. ఈ సంఘటన మండలంలో పెను సంచలనమైంది. ఎంపీ ఎంవీవీ భార్య జ్యోతి, కుమారుడు శరత్, ఆడిటర్ జి.వెంకటేశ్వరరావులను బంధించిన నిందితుల కారు ఆనందపురం వైపు వస్తుందని అందుకున్న సమాచారం మేరకు సీపీ త్రివిక్రమ్ వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటైన 15 బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. మండలంలోని నీళ్ల కుండీలు, ఆనందపురం, పద్మనాభం, అనంతవరం, బాకురుపాలెం తదితర జంక్షన్ వద్ద పోలీసులు పహారా ఏర్పాటు చేశారు. ఎంవీవీ స్టిక్కర్‌తో గల ఆడికారు నీళ్ల కుండీల గుండా పద్మనాభం వైపు వాయువేగంతో దూసుకుపోయింది. దీంతో అక్కడ ఆపేందుకు ప్రయత్నించిన పోలీసులు.. పద్మనాభం పోలీసులకు సమాచారం అందించారు. కాగా కిడ్నాపర్లు కారు బాకురుపాలెం క్వారీ సమీపంలోకి చేరుకునేసరికి టైరు పంక్చర్ అయింది. దీంతో నిందితులు కారును రోడ్డు పక్కన గల మార్గంలోకి తీసుకొని వెళ్లి టైరు మార్చారు. ఈలోగా నీళ్ల కుండీలు-పద్మనాభం రూట్లో పోలీసుల వాహనాలు సైరన్ మోగిస్తూ తిరుగుతుండడంతో కంగారు పడిన కిడ్నాపర్లు కిడ్నాప్ చేసిన ముగ్గురిని అక్కడే విడిచి పెట్టి కారుతో పరారయ్యారు. కారును గమనించిన పోలీసులు తమ వాహనాలతో వెంబడించారు. నిందితుల కారు బాకురుపాలెం వద్ద నుంచి ఎడమ వైపు మలుపు తిరిగి తర్లువాడ రోడ్‌లో ప్రవేశించింది. కారు పందలపాక జంక్షన్ సమీపంలోకి చేరుకునే సరికి ఎదురుగా పోలీసులు వాహనాలు వచ్చాయి. అయినా కిడ్నాపర్లు తమ కారును నిలుపుదల చేయలేదు. దీంతో పోలీసులు తెగించి ఎదురుగా వస్తున్న కిడ్నాపర్ల వాహనాన్ని తమ వాహనంతో ఢీకొట్టి నిలువరించే ప్రయత్నం చేశారు. దీంతో కారును కుడి వైపు పొలాల్లోకి దింపి పరారు కావడానికి ప్రయత్నించగా ముందు టైర్లు పంక్చర్ అయ్యాయి. కొంత దూరం వెళ్లేటప్పటికి కారు తుప్పల్లో ఆగిపోయింది. దీంతో కారు దిగి నిందితులు పరారవుతుండగా పోలీసులు వెంబడించారు. ఈ లోగా స్థానికులు అక్కడకు చేరుకొని పట్టుకోవడానికి ప్రయత్నించగా నిందితులు కత్తితో బెదిరించారు. అయినా పోలీసులు, స్థానికులు వెంబడించి నిందితులు కోలా హేమంత్ కుమార్, రాజేష్‌ను పట్టుకున్నారు. వారిని ఆనందపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సీపీ త్రివిక్రమ్‌వర్మ, డీసీపీ-1 విద్యాసాగర్ నాయుడు, డీసీపీ-2 ఆనందరెడ్డి, క్రైం డీసీపీ గంగాధర్‌లు నిందితులను విచారించారు. పరారైన వారి కోసం గాలిస్తున్నారు. కిడ్నాపర్ల కారును నిలువరించే సమయంలో ఢీ కొట్టిన పోలీసు వాహనంలోని ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి.

మొబైల్ లొకేషన్‌తో కేసును ఛేదించిన పోలీసులు

- రూ.8.5 లక్షల సొత్తు రికవరీ
- కేసు వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ రమణయ్య



స్వాధీనం చేసుకున్న రికవరీ సొత్తుతో సీఐ రమణయ్య, ఎస్సై లక్ష్మీనారాయణ, సిబ్బంది

నర్సీపట్నం : మొబైల్ లొకేషన్‌తో దొంగతనాన్ని పోలీసులు ఛేదించారు. సాంకేతిక పరిజ్ఞానంతో నాతవరం పోలీసులు దొంగతనానికి పాల్పడిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ కేసులో రూ.8.5 లక్షల విలువ గల సొత్తు రికవరీ చేసి, నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని రూరల్ సీఐ రమణయ్య తెలిపారు. గురువారం నర్సీపట్నం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానంతో కేసును ఛేదించగలిగామన్నారు. కంపెనీ రీజినల్ మేనేజర్ ప్రదీప్‌రెడ్డి ఫిర్యాదు మేరకు నాతవరం ఎస్‌ఐ లక్ష్మీనారాయణ కేసు నమోదు చేసి తక్కువ సమయంలోనే కేసును ఛేదించారన్నారు. ఈ కేసులో నాతవరం మండలం శృంగవరం గ్రామానికి చెందిన కాళ్ల ఆది సత్యనారాయణ, సుర్ల ప్రసాద్, గాజువాక పెదగంట్యాడకు చెందిన గుడె కిరణ్, పల్లేటి అనిల్‌ను అరెస్టు చేశామన్నారు. షాడో ఫ్యాక్స్ లాజిస్టిక్ కంపెనీ ముంబై కేంద్రంగా పని చేస్తోందన్నారు. దీనికి సంబంధించిన ప్రధాన బ్రాంచి గాజువాకలో ఉంది. ఇక్కడ నుండి ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న వస్తువులు విభజించి ఆయా సబ్‌బ్రాంచిల ద్వారా బుకింగ్‌దారులకు డెలివరీ చేస్తుంటారు. అరెస్టు చేసిన నలుగురు వ్యక్తులు గాజువాక బ్రాంచిలో పని చేస్తున్నారు. వస్తువులను వేరు చేస్తున్న సమయంలో విలువైన రెండు, మూడు సెల్‌ఫోన్స్ చెత్తతో కలిపి బయట విసిరేసేవారు. తర్వాత వాటిని తీసుకువెళ్లి విక్రయించి సొమ్ము చేసుకునేవారని తెలిపారు. సీసీ కెమెరాలు పని చేయకుండా చేసి ఖరీదైన 50 సెల్‌ఫోన్లు పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్నారని తెలిపారు. అధిక మొత్తంలో కంపెనీకి లాస్ రావడంతో షాడో ఫ్యాక్స్ లాజిస్టిక్ కంపెనీ ఇన్విస్టిగేషన్ టీమ్ దృష్టి సారించిందన్నారు. కంపెనీలో పని చేస్తున్న వ్యక్తులు సీసీ కెమెరాలను ఆఫ్ చేసి సామగ్రిని దొంగిలించినట్టు గుర్తించామన్నారు. అరెస్టు చేసిన ముగ్గురు నిందితుల నుంచి సెల్‌షాపుల్లో విక్రయించిన సెల్‌ఫోన్‌లతో పాటు వారి దగ్గర ఉన్న మొత్తం సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని పంటలు వేసుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న పీవీకే జగన్నాథరావు

అనకాపల్లిటౌన్: రైతులు పంటలు వేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో వివిధ రకాలైన చీడపురుగులు పంటలను నాశనం చేస్తాయని, దీనిపై రైతులు ప్రత్యేక దృష్టి సాధించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ పీవీకే జగన్నాథరావు అన్నారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో గురువారం వాతావరణం -పంటలపై ప్రభావం అనే అంశంపై రైతులకు జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాల ప్రాముఖ్యతపై ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని ఆయన కోరారు. వాతావరణ మార్పులను అనుసరించి తగిన యాజమాన్య చర్యలు చేపట్టాలన్నారు. వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు ఆర్‌బీకే కేంద్రాల ద్వారా రైతులకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సునంద మాట్లాడుతూ భవిష్య వాతావరణ సూచనలను రైతులకు అందిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ప్రతి రైతు మేఘదూత్ మొబైల్ అప్లికేషన్‌ను వినియోగించి వాతావరణ సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. గ్రామీణ కృషిమౌసమ్ సేవా కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ కేవీ రమణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పలు రకాలైన పథకాలు అమలు చేస్తుందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తన ఉత్పత్తి శాస్త్రవేత్త డాక్టర్ ఎం.విశాలాక్షి మాట్లాడుతూ పంటలో పురుగుల ఉధృతికి అనువైన వాతావరణ యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వాతావరణ విభాగం శాస్త్రవేత్త ఎంబీజీఎస్ కుమారి, శాస్త్రవేత్తలు వి.చంద్రశేఖర్, ఎ.అలివేణి, డి.ఆదిలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

THE DISTRICT COOPERATIVE CENTRAL BANK LTD., VISAKHAPATNAM

Annexure -1
FORM : A
FORM OF BALANCE SHEET

(Amount in Rs.)

PARTICULARS	Schedule No.	As on: 31.03.2023	As on: 31.03.2022
CAPITAL & LIABILITIES :			
Capital	1	73,15,14,114.55	66,74,91,221.55
Reserves and Surplus	2	75,45,11,656.51	43,13,76,909.23
Deposits	3	8,91,69,73,798.85	8,83,33,07,156.46
Borrowings	4	5,07,53,79,835.00	4,40,09,40,124.00
Other Liabilities and Provisions	5	27,08,11,388.64	23,78,38,536.33
	Total :	15,74,91,90,793.55	14,57,09,53,947.57
ASSETS:			
Cash and Balances with Reserve	6	23,76,54,395.00	23,31,33,261.00
Balance with Banks and Money at Call & Short Notice	7	34,90,18,833.51	50,85,08,592.29
Investments	8	3,61,94,15,196.65	4,57,21,77,585.86
Advances	9	10,90,27,07,682.37	8,99,52,77,968.78
Fixed Assets	10	36,90,38,217.72	9,70,04,837.22
Other Assets	11	27,13,56,468.30	16,48,51,702.42
	Total :	15,74,91,90,793.55	14,57,09,53,947.57
Contingent Liabilities	12	6,12,25,191.83	1,81,05,651.83
Bills for Collection			

The Schedules referred to the above form an integral part of the Balance Sheet as per our report of even date attached to the Balance Sheet.

Annexure -1
FORM B
FORM OF PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR ENDED ON 31ST MARCH' 2023

(Amount in Rs.)

PARTICULARS	Schedule No.	As on: 31.03.2023	As on: 31.03.2022
INCOME :			
Income Earned	13	1,07,74,68,001.58	87,49,25,388.58
Other Income	14	4,71,67,887.65	2,89,69,017.12
	Total :	1,12,46,35,889.23	90,38,94,405.70
EXPENDITURE :			
Interest Expended	15	79,68,52,509.79	67,21,47,777.90
Operating Expenses	16	28,17,35,291.26	21,18,94,369.97
Provisions & Contingencies		2,62,30,194.95	62,00,000.00
	Total :	1,10,48,17,996.00	89.02,42,147.87
Net Profit / Loss for the Year		1,98,17,893.23	1,36,52,257.83
Provision for Income Tax		49,87,767.37	34,84,056.20
Profit / Loss Brought forward			
	Total :	1,48,30,125.86	1,01,68,201.63
APPROPRIATIONS :			
Transfer to Statutory Reserves		-	50,84,100.82
Transfer to Common Good Fund		-	5,08,410.08
Transfer to Building Fund		-	10,16,820.16
Transfer to Divedend Equlisation fund		-	15,25,230.24
Transfer to Risk Fund / Account		-	10,16,820.16
Transfer to Undisbursed Profits		-	10,16,820.16
	Total :	-	1,01,68,201.63

The Schedules referred to the above form an integral part of Profit & Loss Account as per our report of even date attached to the Balance Sheet.

Balances are recast as per new Schedules by RBI.
*For **The District Cooperative Central Bank Ltd.,** Visakhapatnam*

*For **M/s G.Sitaramarao & Co.,** Chartered Accountants ICAI Regn. No. 0038765*

(D.V.S.Varma) Chief Executive Officer — Person — Person — Person — (CA.G. Srikanth) Membership No. 206177 Partner

Date: 21.04.2023 — UDIN: 23206177BGVFRE7307

District Cooperative Central Bank Ltd., Visakhapatnam

NOTES FORMING PART OF THE BALANCE SHEET AS AT 31st MARCH'2023
Advances to Directors - Nil

Investments	Rs. in Lakhs		Value in %
SLR Investments	18328.07	Cost of Deposits	6.04%
Non-SLR Investemnts	3098.73		
Gross NPAs	4329.56	Gross NPAs	3.97%
Net NPAs	2382.66	Net NPAs	2.19%
Movement of Provisions towards Standard Assets	70.00	Interest Income as a Percentage to Wroking Funds	7.10%
Movement of Provisions towards NPAs	307.83	Non-Interest Income as a percentage to Working Funds	0.31%
Provision on NPAs Required	1946.90	Operating Profit as a Percentage to Working Funds	0.30%
Provision on NPA Actually Made	2213.79	Return on Assets	0.10%
Business per employee	1083.04	CRAR	11.18%
Profit per Employees	1.08		
DEAF	611.95		

All the eligible deposits are covered under DICGC. Premimum payment of Rs. 104.78 Lakhs to DICGC for the period ended 31.03.2023 is made.

క్లుప్తంగా

17,18 తేదీల్లో 'గడప గడపకు'

అనకాపల్లిటౌన్ : గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం ఈ నెల 17, 18 తేదీల్లో మండలంలోని సత్యనారాయణపురం-1 పంచాయతీ పరిధిలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ గొర్లి సూరిబాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోజూ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరవుతారని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు హాజరుకావాల్సిందిగా కోరారు.

రౌతులపూడి ఎంపీపీపై దాడి గర్హనీయం



అనకాపల్లిటౌన్: కాకినాడ జిల్లా రౌతులపూడి మండల ఎంపీపీ విజయలక్ష్మిపై మంగళవారం దాడికి పాల్పడిన వ్యక్తులపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు గొర్లి సూరిబాబు కోరారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీపై దాడికి పాల్పడిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలన్నారు. ఎంపీపీగా విధులు నిర్వహిస్తూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. మండలంలో పీహెచ్‌సీ ప్రారంభోత్సవానికి ఆహ్వానం రాకపోవడంపై ఆమె పీహెచ్‌సీ అధికారులను కోరగా, పీహెచ్‌సీ సిబ్బంది దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, ఎంపీపీపై చేయి చేసుకోవడం అన్యాయమన్నారు. ఎంపీపీపై దాడికి పాల్పడిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు.

గొర్రెలకు నట్టల నివారణ మందు వేయాలి



పల్లవానిపాలెంలో గొర్రెలకు నట్టల నివారణ మందు అందిస్తున్న డాక్టర్ స్వర్ణలత

సబ్బవరం: పల్లవానిపాలెంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం గురువారం చురుగ్గా సాగింది. ఈ నెల 30వ తేదీ వరకూ మండలంలోని అన్ని గ్రామాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేస్తామని వెటర్నరీ డాక్టర్ ఎస్.స్వర్ణలత తెలిపారు. ఈ అవకాశాన్ని గొర్రెల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనకాపల్లి సినిమాలు

ఆదిపురుష్	: రాజా
టక్కర్	: సత్యనారాయణ స్క్రీన్-1
పరేషాన్	: సత్యనారాయణ స్క్రీన్-2
ది కేరళ స్టోరీ	: షిర్డిసాయి
విరూపాక్ష	: పర్తిసాయి
ది ఫ్లాష్	: వెంకటేశ్వర
యూనివర్సిటీ	: శ్రీసత్య
ఆదిపురుష్	: రామచంద్ర

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు గురువారం 103 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	--	--
రెండో రకం	--	--
మూడోరకం	3,920	4,120

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్ : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 31 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-5 యూనిట్లు, బీ పాజిటివ్-10 యూనిట్లు, ఓ పాజిటివ్-11 యూనిట్లు, ఏ నెగిటివ్-1 యూనిట్, బీ నెగిటివ్-1 యూనిట్, ఓ నెగిటివ్-1 యూనిట్, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్ : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గురువారం 415 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 339 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(9441108144)ని సంప్రదించవచ్చు.

పేదల ధీమా.. వైఎస్సార్ బీమా

కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కష్టం భరించలేనిది. అసంఘటిత రంగంలో పనిచేసే వారి కుటుంబాలకైతే ఆ నష్టం అంచనా వేయలేనిది. అలాంటి కుటుంబాల్లో భరోసా నింపేందుకు జగనన్న ప్రభుత్వం వైఎస్సార్ బీమాను అమల్లోకి తెచ్చింది. సహజ లేదా ప్రమాదవశాత్తూ మరణాలకు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు పరిహారం అందిస్తూ.. మానవతను చాటుకుంటోంది.



పట్టణంలోని బర్మాకాలనీలో సత్యనారాయణ కుటుంబానికి బీమా సాయం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు(ఫైల్)

- కుటుంబ పెద్ద మరణిస్తే రూ.లక్ష నుంచి రూ.5 లక్షలు పరిహారం
- అనకాపల్లి పట్టణం, మండల పరిధిలో 53,553 మంది లబ్ధిదారులు
- గతేడాది 663 మందికి బీమా సాయం అందజేత

అనకాపల్లిటౌన్ : వైఎస్సార్ బీమా.. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు ఆపత్కాలంలో ఆర్థిక ధీమానిస్తోంది. కుటుంబ పెద్ద మరణిస్తే తక్షణ సాయంతోపాటు, క్లెయిమ్ చేసుకున్న 15 రోజుల్లో నామినీ బ్యాంక్ ఖాతాల్లో మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం జమ చేస్తోంది. దీంతో కుటుంబ పెద్దను కోల్పోయిన వారు, ఆర్థికంగా కాస్త కుదురుకోవడానికి వెస్సార్ బీమా ఎంతగానో దోహదపడుతోంది.

పట్టణ, మండల పరిధిలో 53,553 మంది

వైఎస్సార్ బీమా పథకంలో పేర్లు నమోదు చేసుకునేందుకు ఈ నెల 20వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పెంచింది. కార్మిక శాఖ నోడల్ ఏజెన్సీగా, గ్రామ/వార్డు సచివాలయశాఖ అమలు ఏజెన్సీగా వ్యవహరిస్తారు. అనకాపల్లి పట్టణ, మండల పరిధిలో 52 గ్రామ, వార్డు సచివాలయాలున్నాయి. వీటిలో 53,553 మంది లబ్ధిదారులు వైఎస్సార్ బీమా పథకంలో చేరారు. పట్టణ పరిధిలో 24,914 మంది దరఖాస్తు చేసుకోగా 22,659 మంది అర్హులుగా తేలారు. మండలంలో 28,639 దరఖాస్తుల్లో 25,969 మంది బీమాకు అర్హత పొందారు. వీరిలో సాధారణ మరణాలకు జూలై 1 నుంచి, ప్రమాదవశాత్తూ మరణించేవారికి జూలై 16 నుంచి పథకం వర్తించనుంది.

అర్హతలు-ప్రయోజనాలు

- సంపాదిస్తున్న కుటుంబ పెద్ద వివరాలను నిర్ధారణ చేశాకే, అర్హులుగా నిర్ణయిస్తారు.
- రేషన్ కార్డు/రైస్ కార్డు తప్పనిసరి.
- వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి అర్హుల వివరాలను అక్కడికక్కడే పరిశీలించి, ఆన్‌లైన్లో నమోదు చేస్తారు.
- 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసులో సాధారణ మరణం పొందిన వారి కుటుంబానికి రూ.లక్ష ప్రభుత్వం అందిస్తుంది.

నామినీకి అర్హులు
లబ్ధిదారుని భార్య/భర్త
21 ఏళ్ల కొడుకు
పెళ్లికాని కూతురు
వితంతువు అయిన కూతురు
ఆధారపడిన తల్లిదండ్రులు
వితంతువు అయిన కోడలు లేదా ఆమె పిల్లలు

- 18 నుంచి 70 ఏళ్ల మధ్య వయసులో కుటుంబ పెద్ద ప్రమాదవశాత్తూ మరణించినా, శాశ్వత వైకల్యం పొందినా బీమా సంస్థల ద్వారా రూ.5 లక్షలు పరిహారం అందుతుంది.
- అనకాపల్లి పట్టణ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో 64 కుటుంబాలకు రూ.42 లక్షలు, మండలంలో 50 కుటుంబాలకు రూ.39 లక్షలు వైఎస్సార్ బీమా సాయం ప్రభుత్వం అందించింది.

కష్టంలో ఆదుకుంది



నా భర్త గతేడాది మార్చిలో గుండె నొప్పితో మృతి చెందాడు. ఇద్దరు పిల్లలతో ఏం చేయాలో పాలుపోలేదు. అప్పటి వరకు కష్టం తెలియకుండా మమ్మల్ని ఆయన చూసుకున్నారు. వైఎస్సార్ బీమా చేసుకోవడంతో వలంటీరు ఫస్ట్ నాకు రూ.10 వేలు ఇచ్చారు. మిగిలిన రూ.90 వేలు 15 రోజుల్లో నా బ్యాంక్ ఖాతాలో జమ అయింది.
– వరలక్ష్మి, వేల్పుల వీధి, అనకాపల్లి

రేషన్ కార్డు ఉంటే చాలు



రేషన్ కార్డు ఉంటే చాలు.. వైఎస్సార్ బీమా పథకంలో లబ్ధిదారులుగా చేరొచ్చు. కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు వలంటీర్ లాగిన్లో తమ పేరు నమోదు చేసుకోవాలి. ఒకరు నమోదైనా కుటుంబం మొత్తానికి బీమా వర్తిస్తుంది. కష్ట కాలంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఇది ఎంతో కొంత ఆసరాగా ఉంటుంది.
– కేవీ నరసింహారావు, ఎంపీడీవో, అనకాపల్లి

జోన్‌లో 64 మందికి పంపిణీ



వలంటీర్ వ్యవస్థ ద్వారా వైఎస్సార్ బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నాం. ఈ ఏడాది కొత్తగా 2 వేల మంది ఈ పథకంలో చేరారు. జోన్ పరిధిలో 64 కుటుంబాలకు వైఎస్సార్ బీమా ద్వారా రూ.42 లక్షల మేర పరిహారం అందించాం. అర్హులైన మిగిలిన వ్యక్తులు కూడా త్వరగా బీమా పథకంలో చేరాలి.
– వీకే దొర, ఏపీడీ, అనకాపల్లి జోన్

ప్లాస్టిక్ వినియోగంపై దాడులు

- 25 దుకాణాలకు రూ.54 వేలు జరిమానా



డ్రైఫ్రూట్స్ దుకాణంలో అపరాధ రుసుం వసూలు చేస్తున్న జెడ్సీ వెంకటరమణ

అనకాపల్లిటౌన్ : ప్లాస్టిక్ రహిత అనకాపల్లి జోన్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జెడ్సీ ఎస్.వెంకటరమణ తెలిపారు. పట్టణంలో పలు దుకాణాల్లో గురువారం తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్న 25 దుకాణాలను గుర్తించి, రూ.54 వేలు అపరాధ రుసుము వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి తీరని చేటు జరుగుతోందన్నారు. వినియోగదారులకు గుడ్డ సంచులు, కాగితపు సంచులు ఇవ్వాలని దుకాణ యజమానులను సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు వ్యాపారస్తులు, వినియోగదారులు, వివిధ వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు కుళాయిలకు చర్యలు



వడ్డి వీధిలో పైపులైన్ నిర్మాణ పనులు

కశింకోట : కశింకోటలోని వడ్డి వీధి, గాడి వీధిలో అదనపు కుళాయి కనెక్షన్ల కోసం పైపులైన్ నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సమకూర్చిన నిధులతో పనులను చేపట్టారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు పనులను పర్యవేక్షించారు.

ఏపీజీవీబీ సేవల్ని వినియోగించుకోండి



సీహెచ్ఎన్ అగ్రహారంలో జీవీబీ గ్రామసభ

తుమ్మపాల : గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలను ప్రజలు వినియోగించుకోవాలని బ్యాంక్ అనకాపల్లి శాఖ మేనేజర్ మదన్ రాజేష్ కోరారు. మండలంలోని సీహెచ్ఎన్ అగ్రహారంలో నిర్వహించిన గ్రామ సభలో వైఎస్సార్ ఆసరా పథకం నగదును లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపాజిట్, రుణ పథకాలు, బీమా తదితర సేవల్ని గ్రామస్తులకు వివరించారు. సర్పంచ్ కొల్లిమల్ల గోవిందరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రజల వద్దకే బ్యాంకు మిత్ర ద్వారా సేవలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొరుకొండ అచ్చియ్యమ్మ, మహిళలు పాల్గొన్నారు.

అదనపు భారాన్ని తగ్గించాలి

తుమ్మపాల : ప్రజలపై అదనపు విద్యుత్ భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ డివిజనల్ విద్యుత్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీల రూపంలో మోయలేని భారాన్ని వేస్తోందన్నారు. విద్యుత్ వినియోగానికి అదనంగా అనేక చార్జీలు విధించడం సరికాదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వి.శ్రీనివాసరావు, మండల కార్యదర్శి గంటా శ్రీరామ్, కె.ఈశ్వరరావు, అల్ల మహేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీ సమావేశంలో పాల్గొన్న డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సందీప్

పరవాడ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2022-23 వార్షిక సామాజిక తనిఖీ ప్రజా వేదిక స్థానిక మరిడిమాంబ కల్యాణ మండపంలో గురువారం జరిగింది. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఇ.సందీప్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధి హామీ పథకం కింద రూ.4.98 కోట్లతో చేపట్టిన పనులకు సంబంధించిన ఆడిట్ రికార్డులను పరిశీలించారు. రూ.1.09 లక్షల అసంపూర్తి రికార్డు నిర్వహణ, రూ.3500 జరిమానాలను ఆడిట్ అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి, వైస్ ఎంపీపీ బి.అప్పలరాజు, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రోజా రమణి, నిఘా అధికారి నిర్మలాదేవి, ఎంపీడీవో హేమసుందరావు, సోషల్ ఆడిట్ అధికారి ఎస్.ఆర్.పి.సూర్యానారాయణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

18న పడమటమ్మ సన్నిధిలో హోమం

కశింకోట : మండలంలోని విసన్నపేట వద్దనున్న పడమటమ్మ లోవలో ఈ నెల 18న ఉదయం 7 గంటలకు హోమం నిర్వహించనున్నట్లు గురువు పెనుమటి సాంబమూర్తి తెలిపారు. ఆసక్తి కలిగిన భక్తులు హోమ సామగ్రితోపాటు మామిడి, నేరేడు, మోదుగ, మారేడు, గంధం కట్టెలలో లభ్యమైన వాటిని తీసుకు వచ్చి హోమం, పూజా కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరారు.

వృద్ధులపై ప్రేమ అవసరం



గొల్లపేటలో ర్యాలీలో పాల్గొన్న గ్రామ ప్రజలు

పరవాడ: వృద్ధుల పట్ల ప్రేమతో మెలగాలని హెల్పేజ్ ఇండియా ప్రతినిధి జి.అభిషేక్ కోరారు. సింహాద్రి ఎన్టీపీసీ, హెల్పేజ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో వాడచీపురుపల్లి జెడ్పీ పాఠశాల, గొల్లపేట గ్రామాల్లో గురువారం ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధులు తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం 14567 హెల్ప్ లైన్ నంబరును ఉపయోగించుకోవాలని సూచించారు. గొల్లపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ పాఠశాల హెచ్ఎం కనకేశ్వరరావు మాట్లాడుతూ వయో వృద్ధులను వేధించడం, నిర్లక్ష్యం చేయడం వంటి సమస్యలపై స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

వృద్ధులపై వేధింపులు తగదు

తుమ్మపాల : ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని జార్జి క్లబ్‌లో గురువారం సీనియర్ సిటిజన్స్ కార్యవర్గ సమావేశం జరిగింది. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక వేధింపులపై చర్చించారు. సాధ్యమైనంతవరకు పిల్లలపై ఆధారపడకుండా ఉండాలని, తమ స్వేచ్ఛకు, మనోభావాలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. ఇప్పటికే తల్లిదండ్రులుగా మారిన తమ పిల్లల విషయాలలో తలదూర్చి ఇబ్బందులు పడవద్దని సూచించారు. వృద్ధులపై వేధింపులకు పాల్పడటం పిల్లలకు కూడా తగదన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంఘం కార్యదర్శి శర్మ, సభ్యులు బాబురావు, ఎంబీబీ స్వామి, నల్లల దేముళ్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



తేగాడలో స్వయం సహాయక సంఘాల మానవహారం

కశింకోట : మండలంలోని తేగాడ గ్రామంలో గురువారం రోడ్డు భద్రతపై స్వయం సహాయక సంఘాల సభ్యులు అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇద్దరికి మించి ప్రయాణించరాదని, మద్యం సేవించి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని నినాదాలు చేశారు. సర్పంచ్ నీటిపల్లి ఈశ్వరమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీటిపల్లి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు తుంపాల మంగతాయారు, ఏపీఎం ఎస్.శ్రీనివాసరావు, సీసీ అనురాధ, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సచివాలయ, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లలో కార్పొరేట్ స్థాయి విద్య



జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందిస్తున్న గొర్లి సూరిబాబు



బవులువాడ పాఠశాలలో జేవీకే కిట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ మజ్జి లక్ష్మమ్మ



కేజీబీవీలో జేవీకే కిట్లను అందిస్తున్న ఎంపీపీ కలగా లక్ష్మి

తుమ్మపాల : రాష్ట్రంలో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావిధానం ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకంతో పాఠశాలలను అభివృద్ధి చేశారని ఎంపీపీ గొర్లి సూరిబాబు అన్నారు. మండలంలోని తారకరామాకాలనీ జెడ్పీ హైస్కూల్లో గురువారం జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న విద్య కానుక నాల్గవ ఏడాది పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో మార్పుల కారణంగానే రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకుల్ని ప్రభుత్వ విద్యార్థులు సాధించిన విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కృషితో నియోజకవర్గంలో సీఎస్ఆర్ నిధుల ద్వారా 9, 10 వ తరగతి విద్యార్థులకు రెండు వేల సైకిళ్లను త్వరలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తొలుత అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణులకు అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నారపిన్ని ప్రసాద్, హెచ్ఎం ప్రసాదరావు, ఎలిమెంటరీ స్కూల్ చైర్మన్ గణేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు పంతం శ్రీను, బొండా అప్పారావు, ధనలక్ష్మి, తంగేటి ప్రకాష్ పాల్గొన్నారు.

తుమ్మపాల : మండలంలోని బవులువాడ ఎంపీయూపీ పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను సర్పంచ్ మజ్జి లక్ష్మమ్మ బుధవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యావ్యవస్థలో వినూత్న మార్పులు తీసుకొచ్చిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తోటాడ విజయ్, మార్టూరు స్కూల్ హెచ్ఎం రమేష్‌బాబు, స్కూల్ కమిటీ చైర్మన్ కోట్ని సంతోషికుమారి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మజ్జి వెంకటఅప్పారావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కశింకోట : విద్యార్థులు పోటీ తత్వంతో విద్యను అభ్యసించి సీఎం జగన్ ఆశయాలను సాధ్యం చేయాలని ఎంపీపీ కలగా లక్ష్మి సూచించారు. మండలంలోని తేగాడ కేజీబీవీలో విద్యార్థులకు గురువారం జేవీకే కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత భవిష్యత్తును అందుకోవాలనే ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ స్థాయిలో సీఎం జగన్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఆయన ఆశయాలను నెరవేర్చడానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తేగాడ సర్పంచ్ నీటిపల్లి ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు తుంపాల మంగతాయారు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీటిపల్లి లక్ష్మి, ప్రిన్సిపాల్ దొండా చంద్రకళ, వైఎస్సార్ సీపీ నాయకుడు నీటిపల్లి దివాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిమాండ్ల పరిష్కారానికి అంగన్‌వాడీల ధర్నా



కశింకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల ధర్నా

కశింకోట : స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం ధర్నా చేశారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐసీడీఎస్ అధికారులకు అందించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహార దినుసులు, నూనె, కందిపప్పు పరిమాణం పెంపు, గ్రాట్యుటీ, పెన్షన్ సదుపాయాలు తదితర డిమాండ్లతో నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తమకూ వర్తింప జేయాలని, బీమా సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మజ్జి నాగేశ్వ, యూనియన్ మండల అధ్యక్షురాలు టి.తనూజ, సీఐటీయూ నాయకుడు దాకారపు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా నాయకురాలు డి.డి.వరలక్ష్మి, ప్రతినిధులు శ్యామల, లక్ష్మి, రజని, కుమారి, జ్యోతి, చిన్నారి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనకాపల్లిటౌన్ : కశింకోట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ వైర్ల క్రింద జంగిల్ క్లియరెన్స్‌లో భాగంగా శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు కశింకోట డివిజన్ ఏఈ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో అనకాపల్లి మండలంలో కొత్తూరు, పిసినికాడ, సత్యనారాయణపురం, మూలపేట, సంపతిపురం, వేటజంగాలపాలెం, కూండ్రం, ఆర్.వి.పాలెం, విస్సన్నపేట గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాల్సిందిగా కోరారు.

అభ్యుదయవాది మహాకవి శ్రీశ్రీ



మహాకవి శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

తుమ్మపాల : మహాకవి శ్రీశ్రీ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని దొడ్డి రామునాయుడు భవనంలో సీపీఎం జిల్లా కమిటీ గురువారం నిర్వహించింది. పార్టీ జిల్లా కార్యదర్శి కె లోకనాథం, సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, వై.శివాజీ శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.లోకనాథం మాట్లాడుతూ శ్రీశ్రీ అందించిన అభ్యుదయ రచనలు ప్రజలను ఎంతగానో ప్రేరేపించాయన్నారు. సోషలిస్ట్ భావాల ప్రభావంతో ఆయన అందించిన పాటలు, సాహిత్యం గురించి వివరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రుత్తల శంకరావు, వి.వి.శ్రీనివాసరావు, తరుణ్, సంతోష్, నూకఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జోడో పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయి జోడో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

తుమ్మపాల : ఈ నెల 17 నుంచి 19 వరకు తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి జోడో ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుంచి క్రీడాకారులను ఎంపిక చేసినట్లు జిల్లా జోడో క్రీడా సంఘం అధ్యక్షుడు పాండ్రంగి రుక్మాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని కోడూరు గ్రామంలో గురువారం శిక్షణ కార్యక్రమం జరిగిందన్నారు. ప్రతిభ కనబరచిన బోజంకి అశోక్, శీరంశెట్టి మధుబాబు, వనం సూర్య, రొంగలి జ్యోతిష్క్, వనం యశ్వంత్, లోకేష్, బి.హేమంత్, దాసరి బలరాము, పడాల శ్రీకాంత్, కొత్తూరు హర్షవర్ధన్, దాసరి మురళీకృష్ణలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ ఎంపిక కార్యక్రమంలో జోడో టీమ్ కోచ్ రాకోటి సిమ్యోన్, ఎం.రాజు పాల్గొన్నారు.

టెన్త్, ఇంటర్ 'ఆణిముత్యాల'కు సత్కారం నేడు

పరవాడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమాన్ని వెన్నలపాలెం ఏసీ కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు తెలిపారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ చేతుల మీదుగా టెన్త్, ఇంటర్‌లో ఉత్తమప్రతిభ చూపిన విద్యార్థుల్ని సత్కరించనున్నట్లు తెలిపారు.